COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 15.11.2015
విజయవాడ

# కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి.

పంటలు వేయని, వేసినా ఎండిపోయిన మండలాలను కరువు పీడిత మండలాలుగా వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ ఏడాది అనావృష్టి కారణంగా విస్తారమైన ప్రాంతాలలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మెట్ట ప్రాంతాలలోనూ, కాలువ ద్వారా సాగయ్యే ప్రాంతాలలో కూడా పంటలు దక్కలేదు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో త్రాగునీటికి, పశుగ్రాసానికి కొరత ఏర్పడింది. ఉపాధికోసం పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. పరిస్థితి ఇలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 196 మండలాలను మాత్రమే కరువు పీడితమైనవిగా ప్రకటించడం అశాస్త్రీయం.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇంటిగ్రేటెడ్ సీజనల్ కండిషన్ మానిటరింగ్ సిస్టం నివేదిక ప్రకారమే సెప్టెంబర్ 30 నాటికి సాధారణ వర్షపాతం, సాధారణ సాగు విస్తీర్ణం కేవలం 318 మండలాల్లోనే వుంది. ఆ ప్రకారం చూసినా 352 మండలాలను కరువు పీడితమైనవిగా ప్రకటించవలసి వుంది. కరువు ప్రభావాన్ని నిర్ణయించడంలో రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ ప్రాతిపదికలను నిర్ణయించడం లేదు. పొరుగున వున్న మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు కరువు విషయంలో మెరుగైన కొలబద్దలను పాటిస్తున్నాయి. మహారాష్ట్రలో గ్రామస్థాయి వరకు కరువు ప్రభావాన్ని నిర్ణయించే వ్యవస్థ వుంది. అక్టోబర్‌లోనే 14,708 గ్రామాలను ప్రకటించగా గతవారం మరో 1,420 గ్రామాలను కరువు ప్రభావితమైనవిగా ఆ ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరువు పీడిత మండలాలను శాస్త్రీయంగా నిర్ణయించి, వాటిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. కరువు సహాయక చర్యలను చేపట్టాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి